క్లుప్తంగా

ప్రభుత్వపరంగా ఆదుకుంటాం

రాయికల్: మండలం బోర్నపల్లిలో ఇటీవల అగ్నిప్రమాదం జరగడంతో భారతపు లక్ష్మీన ర్సయ్యకు చెందిన ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో మంగళవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ప్రభుత్వపరంగా ఆదుకుంటామని, ఎక్స్‌గ్రేషియా అందించి, నూతన గృహం మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. వెంటనే ప్రతిపాదనలు అందించాలని తహసీల్దార్‌ను కోరారు. ఆయన వెంట తహసీల్దార్ ఖయ్యూం, మండల అధ్యక్షుడు రవీందర్ రావు, ఆంజనేయులు, జలపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా

జగిత్యాల: ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్సీ నివాసంలో టీఎన్జీవో నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉద్యోగులు సమన్వయంతో పనిచేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలని, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు.

షర్మిలను కలిసిన సత్యనారాయణ

కథలాపూర్: వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను ఆ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు చెదలు సత్యనారాయణ మంగళవారం హైదరాబాద్‌లో కలిశారు. పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసినట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లాలో పార్టీ పరిస్థితి గురించి వివరించామని సత్యనారాయణ పేర్కొన్నారు.

జెడ్పీ చైర్ పర్సన్‌ను కలిసిన స్వర్ణకార సంఘం సభ్యులు



జెడ్పీ చైర్‌పర్సన్‌ను కలిసిన స్వర్ణకారులు

జగిత్యాలజోన్: జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంతను మంగళవారం జిల్లా స్వర్ణకార సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడంతో పాటు కొత్తగా ఏర్పాటైన స్వర్ణకార సంఘం సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వానించారు.

బాధ్యతగా పనిచేయాలి

జగిత్యాల: బాధ్యతగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా అన్నారు. మంగళవారం తపస్ ఉపాధ్యాయ సంఘం రూపొందించిన డైరీని కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బోయినిపల్లి దేవయ్య, ప్రసాద్‌రావు, సంఘం రాష్ట్ర బాధ్యులు పాల్గొన్నారు.


విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోవాలి

జగిత్యాల: విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని జగిత్యాల ఆర్డీవో నర్సింహామూర్తి అన్నారు. మంగళవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో టీఎస్‌కేసీ విభాగానికి వచ్చిన 30 కంప్యూటర్లను ప్రారంభించారు. విద్యార్థులు టీఎస్‌కేసీ ల్యాబ్‌లు సద్వినియోగం చేసుకుని నైపుణ్యాలను అభివృద్ధి పర్చుకుని ఉపాధి అవకాశాలు పొందాలని సూచించారు. ప్రిన్సిపల్ సత్యనారాయణ మాట్లాడుతూ భవిష్యత్‌లో విద్యార్థుల ప్రయోజనార్థం అనేక ఉద్యోగమేళాలు నిర్వహిస్తూ విద్యార్థులు ఉన్నతంగా స్థిరపడేలా కృషి చేస్తున్నామన్నారు. అనంతరం నూతన సంవత్సరం పురస్కరించుకుని కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

బయోమెట్రిక్ అథెంటిఫికేషన్ పూర్తి చేసుకోవాలి

జగిత్యాల: జిల్లాలోని విద్యాసంస్థలు ఉపకార వేతనాలకు సంబంధించిన ఎన్ఎస్‌పీ పోర్టల్‌లో నోడల్ ఆఫీసర్, ఇనిస్టిట్యూట్ హెడ్ బయోమెట్రిక్ అంథెటిఫికేషన్‌ను ఈనెల 5లోపు పూర్తి చేసుకోవాలని డీఈవో జగన్మోహన్‌రెడ్డి సూచించారు. జిల్లాలోని పాఠశాలలు, డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు ఎన్ఎస్‌పీ పోర్టల్‌లో బయోమెట్రిక్ అంథెటిఫికేషన్ చేసుకోవాలన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ



ధర్మపురి: పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో సోమవారం రాత్రి అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించారు. గురుస్వాములు పెండాల బాలకృష్ణశర్మ, రాజేశ్ శర్మ మంత్రోచ్ఛారణలతో అయ్యప్ప పడిపూజ కార్యక్రమాన్ని కన్నుల పండుగగా జరిపారు.

అగ్నిమాపక కేంద్రంపై కదలిక

- సీఎం దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్సీ
- త్వరలోనే నిధులు మంజూరు?



రాయికల్ ఫిల్టర్‌బెడ్



రాయికల్‌లోని అగ్నిమాపక కేంద్రం

రాయికల్: పట్టణానికి శుద్ధజలం అందించేందుకు గతంలో నిర్మించిన ఫిల్టర్‌బెడ్, అగ్నిమాపక కేంద్రానికి త్వరలో మోక్షం లభించనుంది. పట్టణ, మండల ప్రజల సుదీర్ఘకాలిక సమస్య తీరనుంది. ఇటీవల జగిత్యాల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఈ రెండు సమస్యలపై సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించడంతో మండల, పట్టణప్రజల ఆశలు నెరవేరనున్నాయి.

అగ్నిమాపక కేంద్రానికి రూ.5 కోట్లతో ప్రతిపాదనలు

రాయికల్ పట్టణంతో పాటు మండలంలోని 32 గ్రామాల్లో అగ్నిప్రమాదాల నివారణకు 2012లో కాంట్రాక్ట్ పద్ధతిన దివంగత మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు హయాంలో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. 2014లో కాంట్రాక్ట్ ముగియడంతో అగ్నిమాపక యంత్రం తరలిపోయింది. నాటి నుంచి నేటి వరకు ప్రభుత్వాలు పట్టించుకోక మళ్లీ పునరుద్ధరించలేదు. ఇటీవల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సీఎం దృష్టికి తీసుకెళ్లి అగ్నిమాపక కేంద్రం పునరుద్ధరణకు రూ.5 కోట్లు నిధులు మంజూరు చేయాలని కోరారు. వెంటనే స్పందించిన సీఎం సంబంధిత శాఖ డీజీపీతో మాట్లాడి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించినట్లు ఎమ్మెల్సీ తెలిపారు.

ఫిల్టర్‌బెడ్‌రూ రూ.1.50 కోట్లతో ప్రతిపాదనలు

రాయికల్ పట్టణంలో రూ.6 కోట్ల వ్యయంతో సమగ్ర నీటి పథకం ద్వారా 2007లో ఫిల్టర్‌బెడ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టగా 2014లో పూర్తయింది. కొన్ని నెలలు మాత్రమే ఫిల్టర్‌బెడ్ ద్వారా గ్రామాలకు తాగునీటిని సరఫరా చేశారు. గత ప్రభుత్వంలో మిషన్ భగీరథ నీరందిస్తామని హామీ ఇచ్చి విస్మరించడంతో పట్టణంతో పాటు, మండలంలోని రాయికల్, రామాజీపేట, భూపతిపూర్, కుమ్మరిపల్లి, ఇటిక్యాల గ్రామాలకు శుద్ధజలం అందలేకపోయింది. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సీఎం దృష్టికి తీసుకెళ్లగా ఫిల్టర్‌బెడ్ పునరుద్ధరణకు రూ.1.50 కోట్లు మంజూరు చేయాలని కోరారు. ఈ నిధుల ద్వారా ఫిల్టర్‌బెడ్ పునరుద్ధరణ జరిగితే ఆయా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తీరుతుంది.

ఫైర్‌స్టేషన్ పునరుద్ధరించాలి



మా దుకాణంలో ఇటీవల షార్ట్‌సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం జరిగింది. నాకు రూ.10 లక్షల ఆస్తినష్టం వాటిల్లింది. నాలాగా మరొకరికి నష్టం జరగకుండా ఉండేందుకు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఫైర్‌స్టేషన్ మంజూరు కోసం సీఎంను కలిశారు. సమస్య పరిష్కారం అవుతుందని నమ్మకం ఉంది. ఆయన చొరవతోనే ఫైర్‌స్టేషన్‌ను పునరుద్ధరించాలి.

– అబ్దుల్ ఖలీల్, రాయికల్

సీఎం సానుకూలంగా స్పందించారు



మండలంలో ఫిల్టర్‌బెడ్, ఫైర్‌స్టేషన్ నిరుపయోగంగా ఉన్నాయి. వీటిని వినియోగంలోకి తీసుకువచ్చేందుకు ఇటీవల ఇరిగేషన్, అగ్నిమాపక అధికారులతో మాట్లాడి ప్రతిపాదనలు సీఎం దృష్టికి తీసుకెళ్లా. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

– జీవన్‌రెడ్డి, ఎమ్మెల్సీ

ప్రజాపాలనతో అర్హులందరికీ సంక్షేమ పథకాలు



రాయికల్‌లో తాగునీటి కోసం ఫిర్యాదు చేస్తున్న ప్రజలు



అయిలాపూర్‌లో దరఖాస్తుల స్వీకరణ

మల్లాపూర్: ప్రజాపాలనలో అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తామని డీఆర్డీవో నరేశ్ అన్నారు. మండలంలోని గుండంపల్లి, సిరిపూర్, వేంపల్లి గ్రామాల్లో మంగళవారం ప్రజాపాలన కార్యక్రమాన్ని మండల ప్రత్యేకాధికారి, డీఆర్డీవో నరేశ్, ఎంపీడీవో రాజశ్రీనివాస్, ఎంపీవో జగదీశ్ స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఏవో లావణ్య, ఈజీఎస్ ఏపీవో సతీశ్, ఐకేపీ ఏపీఎం దేవరాజం, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

సారంగాపూర్: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలనతో ప్రజలకు క్షేత్రస్థాయిలో పథకాలు అందుతాయని ఎంపీపీ మసర్తి రమేశ్ అన్నారు. మంగళవారం బీర్‌పూర్, సారంగాపూర్ మండలాల్లోని మంగేళ, కండ్లపల్లి, సారంగాపూర్, నాగునూర్, లచ్చక్కపేట గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారులు సుధీర్, మిలింద్, తహసీల్దార్లు రమేశ్, నరేశ్, ఎంపీడీవో రాజేందర్, వైస్ ఎంపీపీ లక్ష్మణ్‌రావు, ఎంపీవో శశికుమార్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీల పాల్గొన్నారు.

తాగునీటి కోసం ప్రజాపాలనలో ఫిర్యాదు

రాయికల్: పట్టణంలోని 10వ వార్డులో గత పదేళ్లుగా నల్లా నీరు రావడం లేదని మాదిగవాడకు చెందిన నాయకులు మంగళవారం ప్రజాపాలనలో మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఎన్నోసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. కార్యక్రమంలో నాయకులు బాపురపు నర్సయ్య, రాజేందర్, జగదీశ్, శ్రీనివాస్, భాస్కర్, రాజు పాల్గొన్నారు.

పెగడపల్లి: మండలంలోని వెంగళాయిపేట, నామాపూర్, రాజరాంపల్లి గ్రామాల్లో మంగళవారం అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. వివిధ పథకాల కోసం 1378 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు ఎంపీడీవో పుల్లయ్య తెలిపారు. సర్పంచులు సత్తమ్మ, కరుణాకర్‌రెడ్డి, సులోచన, మండల ప్రత్యేక అధికారి వేణుగోపాల్‌రావు, ఎంపీటీసీలు రవి, సుప్రియ, రజిత, తహసీల్దార్ ఎంఏ ఫరూక్, ఎంపీవో మహేందర్ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీల అమలు కోసమే దరఖాస్తులు

కోరుట్ల రూరల్: ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు కోసమే ప్రజాపాలన ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరిస్తుందని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు. మండలంలోని అయిలాపూర్, యూసుఫ్‌నగర్ గ్రామాల్లో ప్రజాపాలన దరఖాస్తు కేంద్రాలను కృష్ణారావు పరిశీలించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: ప్రజాపాలన దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని జెడ్పీ సీఈవో, మండల ప్రత్యేకాధికారి రఘువరన్ అన్నారు. మంగళవారం మండలంలోని అమ్మక్కపేట, కోమటికొండాపూర్, యామాపూర్ గ్రామసభల్లో పాల్గొన్నారు. అధికారులు ఇచ్చిన రశీదులను భద్రంగా దాచుకోవాలని ప్రజలకు సూచించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కొమిరెడ్డి కరం, అధికారులు పాల్గొన్నారు.

రాయికల్: మండలంలోని ధర్మాజీపేటలో మంగళవారం ప్రజాపాలనలో ఎంపీపీ లావుడ్య సంధ్యారాణి దరఖాస్తులు స్వీకరించారు. తహసీల్దార్ ఖయ్యూం, ఏపీఎం చక్రవర్తి, సర్పంచ్ మారంపల్లి స్నేహ, ఉపసర్పంచ్ వెంకటేశ్ పాల్గొన్నారు.

మెట్‌పల్లిరూరల్: ప్రజాపాలనలో ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నట్లు కోరుట్ల నియోజకవర్గ ప్రజాపాలన ప్రత్యేకాధికారి,ఆర్డీవో రాజేశ్వర్ అన్నారు. మండలంలోని రాజేశ్వర్‌రావుపేట, ఆత్మనగర్, కోనరావుపేట గ్రామాల్లో మంగళవారం ప్రజాపాలనలో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి భాస్కర్, ఎంపీడీవో భీమేశ్‌రెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్,ఎంపీటీసీ రజిత పాల్గొన్నారు.

మల్యాల: మండలంలోని నూకపల్లి, పోతారం, రాంపూర్ గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన ప్రజాపాలనలో అభయహస్తంలోని ఆరు గ్యారంటీల కోసం 2,049మంది దరఖాస్తు చేసుకోగా, రేషన్ కార్డుల కోసం 425 మంది దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఎంపీడీవో వెంకటేశం, తహసీల్దార్ మునీందర్, ఎంపీవో వాసవి ప్రజాపాలనను పర్యవేక్షించారు.

కథలాపూర్: మండలంలోని మూడు గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన ప్రజాపాలనలో 1,916 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో జనార్దన్, తహసీల్దార్ ముంతాజిబొద్దీన్ తెలిపారు. పోతారంలో 689, దూలూర్‌లో 534, దుంపేటలో 693 దరఖాస్తులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జ వ్వాజి రేవతి, ఏఎంసీ చైర్‌పర్సన్ సౌజన్య, ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్‌రావు, నాయకులు పాల్గొన్నారు.

రాములోరి అక్షింతలతో శోభాయాత్ర



రాయికల్‌లో రాములవారి అక్షింతలతో శోభాయాత్ర నిర్వహిస్తున్న నాయకులు



పెగడపల్లి మండలం రాములపల్లిలో..

పెగడపల్లి: అయోధ్యలోని శ్రీరామ మందిర అక్షింతలతో మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో భక్తులు శోభాయాత్ర నిర్వహించారు. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం నందగిరి, రాములపల్లి, సుద్దపల్లి తదితర గ్రామాల్లో భక్తులు డప్పుచప్పుళ్ల నృత్యాలు చేస్తూ శ్రీరామ సంకీర్తనలు చేసుకుంటూ అక్షింతలతో శోభాయాత్ర నిర్వహించారు. . ఈ నెల 15 వరకు ప్రతి ఇంటికీ అక్షింతలు, రామ మందిర చిత్రపటం అందజేస్తామని ఆర్గనైజర్లు తెలిపారు.

ఇబ్రహీంపట్నం: అయోధ్య నుంచి వచ్చిన రాముడి అక్షింతలను వీహెచ్‌పీ నాయకులు ఇంటింటా పంపిణీ చేశారు. ఈ నెల 22న అయోధ్యలో రామమందిరాన్ని ప్రారంభిస్తున్నందునా భక్తులు పెద్ద ఎత్తున అయోధ్య తరలిరావాలని కోరారు.

రాయికల్: అయోధ్యలోని రాములవారి అక్షింతలు మంగళవారం రాయికల్ పట్టణానికి చేరుకున్నాయి. హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ప్రధాన వీధుల గుండగా గ్రామ నాయకులు శోభాయాత్ర నిర్వహించి, పంపిణీ చేశారు.

మల్లాపూర్: మండల కేంద్రంలో మంగళవారం అయోధ్య రామమందిర రాముని అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. అంతకుముందు స్థానిక హనుమాన్ ఆలయంలో రాములోరి అక్షింతలకు స్థానిక ప్రజాప్రతినిధులు, హిందూ సంఘాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గొల్లపల్లి: అయోధ్య శ్రీరాముని అక్షింతలు మంగళవారం గొల్లపల్లి మండలంలోని దట్నూర్, దమ్మన్నపేట గ్రామాలకు చేరాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రధాన వీధుల గుండ శోభాయాత్ర నిర్వహించి గ్రామంలో పంపిణీ చేశారు.

మంత్రులను కలిసిన కాంగ్రెస్ నాయకులు



మంత్రి శ్రీధర్‌బాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

మెట్‌పల్లి: నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కొమొరెడ్డి లింగారెడ్డి, పుప్పాల శంకర్, ఆసిఫ్, జైపాల్‌రెడ్డి, అనంతరెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో మంత్రులు సీతక్క, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌ను కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాలు అందించి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

6న సాయి ఆలయ హుండీ లెక్కింపు

కోరుట్ల రూరల్: పట్టణ శివారులోని సాయి రామ ఆలయంలో ఈనెల 6వ తేదీన ఆలయ హుండీ లెక్కింపు నిర్వహిస్తామని ఆలయ కార్యనిర్వాహణ అధికారి వి. అనూష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ అధికారులు, ప్రముఖులు, భక్తుల సమక్షంలో ఉదయం 11 గంటలకు హుండీ లెక్కించనున్నట్లు పేర్కొన్నారు.

కట్కాపూర్‌లో వీక్షిత్ భారత్

రాయికల్: మండలంలోని కట్కాపూర్‌లో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రవేశపెడుతున్న పథకాలపై మంగళవారం గ్రామస్తులకు వీక్షిత్ భారత్‌లో భాగంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రోగులకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వైద్య సిబ్బంది వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజమౌళి, సూపర్‌వైజర్ శ్రీధర్, ఆరోగ్యమిత్ర మామిడి ఆంజనేయులు పాల్గొన్నారు.

మహిళల రక్షణ కోసం షీటీం నిరంతర కృషి



సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న ఏఎస్సై

జగిత్యాలక్రైం: మహిళల రక్షణ కోసం షీటీం నిరంతరం కృషి చేస్తోందని షీటీం ఏఎస్సై అలీబేగ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని వైష్ణవి జూనియర్ కళాశాలలో షీం టీం ఆధ్వర్యంలో విద్యార్థినులకు మంగళవారం నిర్వహించి అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. మహిళలపై జరిగే నేరాలపై వెంటనే బాధితులు పోలీసులను సంప్రదించాలని, మహిళల రక్షణకు, వారిపై జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు షీటీం నిరంతరం పనిచేస్తోందన్నారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకొచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్నా నిర్భయంగా షీటీం నంబరు 8712670783కి సంప్రదించాలన్నారు. సామాజిక మాధ్యమాలైన ఫేస్‌బుక్, వాట్సప్, ఇన్‌స్టాగామ్‌ల వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఒకవేళ సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే టోల్ ఫ్రీ నంబరు 1930, లేదా డయల్ 100కు కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు.కార్యక్రమంలో మహిళా కానిస్టేబుళ్లు సౌజన్య, పూజిత పాల్గొన్నారు.

జాతీయ స్థాయి సాఫ్ట్ బేస్‌బాల్ పోటీల్లో విద్యార్థిని ప్రతిభ



విద్యార్థిని సన్మానిస్తున్న గ్రామస్తులు

కోరుట్ల: పట్టణంలోని కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థిని వై. వనజ జాతీయ స్థాయి సాఫ్ట్ బేస్‌బాల్ పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటింది. డిసెంబర్ 28 నుంచి 30 వరకు కేరళ రాష్ట్రంలో నిర్వహించిన జాతీయ స్థాయి సాఫ్ట్ బేస్‌బాల్ చాంపియన్ షిప్ పోటీల్లో తెలంగాణ జట్టు ద్వితీయ స్థానం పొందింది. ఈ జట్టులో 8 వ తరగతి విద్యార్థి వనజ తెలంగాణ తరఫున ఆడి ప్రతిభ చాటిందని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఈ సందర్భంగా విద్యార్థినిని ప్రిన్సిపాల్ వెంకటేశ్, పీఈటీ శంకర్, తదితరులు అభినందించారు.

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలం కోనరావుపేటకు చెందిన ఎనుగందుల వనజ అనే యువతిని మంగళవారం పలువురు గ్రామస్తులు అభినందించారు. ఇటీవల కేరళలో అండర్ -16, అండర్ -14 విభాగాల్లో పోటీలు నిర్వహించగా, పోటీల్లో పాల్గొన్న వనజ అండర్-16లో ద్వితీయ స్థానంలో నిలిచి బహుమతి దక్కించుకుంది. ఈ సందర్భంగా ఆమెను శాలువతో సన్మానించి మరెన్నో విజయాలు సాధించాలని గ్రామస్తులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్యామల, ఉపసర్పంచ్ జనార్దన్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

నిరుపేద కుటుంబానికి సాయం

మేడిపల్లి: భీమారం మండల కేంద్రంలో తల్లిదండ్రులను కోల్పోయి దుర్భర జీవితం అనుభవిస్తున్న ఈర్ల అలేఖ్యకు మన్నెగూడెం మాజీ సర్పంచ్ తేలు నరేశ్ తన పుట్టిన రోజు వేడుకలు చేసుకోకుండా ఆ ఖర్చులను ఆమెకు అందజేశారు. నిత్యావసర వస్తువులు, రూ.5 వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో నరేశ్‌రెడ్డి, రాజుకుమార్, వరుణ్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

చంపుతామని బెదిరించిన ఇద్దరిపై కేసు నమోదు

సారంగాపూర్: మండలంలోని లచ్చక్కపేట గ్రామానికి చెందిన ఓ మహిళలను చంపుతామని బెదిరించిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. ఎస్సై పేర్కొన్న వివరాల ప్రకారం.. లచ్చక్కపేట గ్రామానికి చెందిన చిట్యాల లావణ్య ఇంటిలో బీడీలు చుడుతుండగా అదే గ్రామానికి చెందిన దీటి రాధాకృష్ణ, శశికళ వ్యక్తిగత కక్షలు మనసులో పెట్టుకుని సోమవారం రాత్రి లావణ్య వద్దకు వెళ్లి కత్తితో చంపుతామని బెదిరించినట్లు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు రాధాకృష్ణ, శశికళపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఎల్ఈడీపీపై శిక్షణ

రాయికల్: మండలంలోని కిష్టంపేటలో నాబార్డ్ సౌజన్యంతో మంగళవారం మహిళలకు టైలరింగ్‌పై, ఫ్యాషన్ డిజైనింగ్‌పై ఎల్ఈడీపీపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో 30 మందిని ఎంపిక చేసి 15రోజుల పాటు ఉచిత శిక్షణ, ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ జాన స్వరూప, ఉపసర్పంచ్ రాజేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ జాన సారిక, నాబార్డ్ ఏజీఎం మనోహర్, డీఆర్డీఏ సుధీర్, ఏపీఎం శ్రీనివాస్ చక్రవర్తి, లీడ్‌బ్యాంక్ ట్రైనర్స్ పాల్గొన్నారు.

బీజేపీ పట్టణ అధ్యక్షుడికి సన్మానం

కోరుట్ల: కోరుట్ల పట్టణ బీజేపీ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన బింగి వెంకటేశ్‌ను పట్టణ పద్మశాలి కులోన్నతి సంఘ నాయకులు మంగళవారంఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా పద్మశాలీ సంఘ అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, కౌన్సిలర్ ఎంబేరి నాగ భూషనం, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు పంపిణీ

మల్యాల: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు కటుకం వినయ్ పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాల, బాలికల పాఠశాలలో పదో తరగతి 35 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో బత్తిని శ్రీనివాస్ గౌడ్, నేరెళ్ల సతీశ్ రెడ్డి, వెంకటేశ్, నక్క అనిల్, ప్రశాంత్ పాల్గొన్నారు.

డ్రమ్ సీడర్ సాగు విధానం పరిశీలన

జగిత్యాలఅగ్రికల్చర్: డ్రమ్ సీడర్ విధానంతో వరి సాగులో వీలైనంతగా ఖర్చు తగ్గుతుందని జగిత్యాల అర్బన్ మండల ఏవో వినీల అన్నారు. మండలంలోని హస్నాబాద్‌లో బత్తిని సతీశ్ అనే రైతు డ్రమ్ సీడర్‌తో వరి సాగు చేసే విధానాన్ని మంగళవారం వ్యవసాయాధికారులు పరిశీలించి పలు సూచనలు చేశారు. డ్రమ్ సీడర్ పద్ధతి వరి సాగులో ఓ ప్రత్యామ్నా య పద్ధతన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణాధికారులు, రైతులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలి

మల్లాపూర్: గ్రామాభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేద్దామని బీజేపీ నాయకులు అన్నారు. మండలంలోని మొగిలిపేటలో మంగళవారం గ్రామాభివృద్ధి కమిటీ (వీడీసీ) సభ్యులకు రూ.4.50 లక్షల ఎంపీ ల్యాండ్ నిధులతో గ్రామంలో కల్యాణ మండపం ప్రొసీడింగ్ కాపీని అందజేశారు. ఎంపీ ధర్మపురి అరవింద్ సహకారంతో నిర్మాణం చేపట్టనున్నారని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వీడీసీ సభ్యులు, బీజేపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నియామకం

తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రాజేశం

మల్లాపూర్: తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నంచర్ల రాజేశం(ప్రభుత్వ కళాశాల,మల్లాపూర్)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనక చంద్రం తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ల సంఘం ఎన్నికల్లో రాజేశంను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల లెక్చరర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు కనక చంద్రంకు రాజేశం కృతజ్ఞతలు తెలిపారు.

జూనియర్ లెక్చరర్ల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

జగిత్యాల: తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ల సంఘం జగిత్యాల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు కనక చంద్రం తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా తిరుపతి, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రాజేశ్, కార్యదర్శిగా విజేందర్‌రావు ఎన్నికయ్యారు. వీరి ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా శ్రీకాంత్

ఇబ్రహీంపట్నం: మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా మండలంలోని అమ్మక్కపేట గ్రామానికి చెందిన ఆవుల శ్రీకాంత్‌ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు బ్రహ్మండబేరి నరేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు.

బీసీ సంక్షేమ సంఘం మెట్‌పల్లి పట్టణ అధ్యక్షుడిగా సదానందం

మెట్‌పల్లి: జాతీయ బీసీ సంక్షేమ సంఘం మెట్‌పల్లి పట్టణ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన మాచర్ల సదానందంను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు బ్రహ్మండబేరి నరేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో బీసీ వర్గాల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని సదానందం పేర్కొన్నారు.

భూపతిపూర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా ప్రవీణ్

రాయికల్: మండలంలోని భూపతిపూర్ అంబేద్కర్ యువజన సంఘం (మాల) అధ్యక్షుడిగా మండల ప్రవీణ్, ఉపాధ్యక్షుడిగా కొమ్ము ప్రశాంత్, కార్యవర్గ సభ్యులుగా నారాయణ, బాలయ్య, భూమరాజం, రాజేందర్, ప్రకాశం, రాములు ఎన్నికయ్యారు.

ధర్మాజీపేట ఉమ్మడి కుల సంఘం అధ్యక్షుడిగా రంజిత్

ధర్మాజీపేట ఉమ్మడి కుల సంఘాల అధ్యక్షుడిగా బలుసు రంజిత్, ఉపాధ్యక్షుడిగా వాకిటి సదన్‌రెడ్డి, కోశాధికారిగా గొట్టం రంజిత్, కార్యవర్గ సభ్యులుగా వెంకటేశ్, రమేశ్, భూమయ్య, శ్రీనివాస్, శ్యామ్, గంగరాజు, తిరుపతి పాల్గొన్నారు.